ఓ .........................హో ....................

పడవా వచ్చిందే ..పిల్లా పిల్లా ..హాయ్ ..........

పల్లవి:పడవా వచ్చిందే పిల్లా పండుగ వచ్చిందే

పండుగ వచ్చిందోయ్ మావా పండూ వెన్నెల వచ్చిందోయ్

పండూ వెన్నెల పడుచు ధనంతో పందెం వేసింది ||పల్లవి||

నీలీ సంద్రం పొంగి పొంగి నింగిని రమ్మందీ ..హాయ్

నీలాకాశం వంగి వంగి నీతో ముద్దందీ ||2||

చిలిపి గాలి గోల చేసిందీ ....

చిన్న దానికి సిగ్గు కమ్మిందీ... బుగ్గ కందిందీ ...... బుగ్గ కందిందీ ||పల్లవి||

చిన్నతనంలో కట్టామిక్కడ ఎన్నో పిచ్చుక గూళ్ళు...ఆ ...హాయ్ ||చిన్న..||

పరువంలో అది ఫలించె పిల్లా వెచ్చని కౌగిళ్ళు నీ వెచ్చని కౌగిళ్ళు

అదృష్ట దేవత తెరిచెను కళ్ళు అందరి కిద్దాం భాగాలు ||అదృష్ట..||

ఈ కలిమి నిచ్చిన దేవుని కాళ్ళకు రోజు పెడదాము దండాలు

అహ రోజు పెడదాము దండాలు

పచ్చగా ఉందాము ముద్దు ముచ్చటగుందాము |2|

పడవా వచ్చిందే పిల్లా అ హా హా హా ....ఓ హో హో హో ...ఓ....|2|

www.telugulyrics.org